శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కుష్ఠు వ్యాధిపై సర్వే పక్కాగా చేపట్టాలి



**నెల్లూరు జూలై 5, ప్రభాతవార్త-వైద్యం** కుష్ఠువ్యాధి సర్వేని పక్కాగా నిర్వహించిన కుష్ఠురహిత జిల్లాగా తయారైయ్యేందుకు కృషి చేయాలని జిల్లా కుష్ఠు నివారణ అధికారి డాక్టర్ బ్రిజిత పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సంతపేటలోని డీఎంహెచ్ఓ ప్రాగంణంలో ఉన్న కుష్ఠు జిల్లా కార్యాలయంలో డాక్టర్ బ్రిజిత ఆధ్వర్యంలో కుష్ఠు కేసు డిక్టేషన్ క్యాంపేన్ జిల్లావ్యాప్తంగా జరుగుతున్న సర్వేపై డీపిఎంఓ, ఏపిఎంఓలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్వేని నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని వారిని ఆదేశించారు. సర్వే కార్యక్రమంపై వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ సీహెచ్ సురేంద్రబాబు, డీఎన్ఎంఓ, పిఎంఓ, ఎం మల్లమ్మ, డి నరసింహులు, పిఎంఓ, డాక్టర్ జి సునీత, టీహెచ్ఎంఓ ఎన్ నారాయణ ఫిజియోథెరపిస్టు, పలు విభాగాల డీపిఎం, ఏపిఎంలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి



**కావలి, జులై 5 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం చౌదరిపాళెంలో బుధవారం టిడిపి నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. కావలి నియోజకవర్గంలో ఈ నెల 7వ తేది నారా లోకేష్ పాదయాత్ర వస్తుందన్నారు. అందుచేత ఈ పాదయాత్ర బాగా విజయవంతమయ్యేందుకు చౌదరిపాళెం గ్రామస్తులందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన పాలిటెక్నిక్ కోర్సు ప్రారంభం



**కావలి, జులై 5 ప్రభాతవార్త** కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల అనుబంధంగా ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ (డిప్లొమా) కోర్సు అందుబాటులోకి వచ్చిందని కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ఇంజనీరింగ్ విద్యనందించి విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పించడంలో విశేష కృషి చేశామని తెలిపారు. డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా 10వ తరగతి తర్వాత డిప్లొమా కోర్సులకు దూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లాల్సి వస్తుందని భావించి ఇంజనీరింగ్ విద్యతో పాటు పాలిటెక్నిక్ విద్యను విద్యార్థులకు అందుబాటులో వుంచామని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలతో పాటు పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ అనుమతులతో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని తెలిపారు. సిఎస్ఇ. ఇసిఇ, ఎంఇసి, ఇఇఇ బ్రాంచిలు అందుబాటులో వున్నాయని తెలిపారు. పాలిటెక్నిక్ కౌన్సిలింగ్‌లో తమ కళాశాల కోడ్ డిఎస్ఐటి అని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలోనే నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా కంప్యూటర్ సైన్స్ విభాగంలో నూతనంగా ఆవిర్భవించిన సిఎస్ఇ(ఎ1) సిఎస్‌సి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనే విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన సిఎస్ఇ(ఎ1) విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలు ఏకరువు



**కలువాయి జులై 5 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై పలుశాఖల అధికారుల తీరును జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి అధికారుల ప్రశ్నించి సమస్యలపై పరిష్కార దిశగా కొనసాగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి అద్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలుశాఖల అదికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. ఈనేపద్యంలో సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతు నూకనపల్లి, ఇస్కపల్లి, కొలవపల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో సంబంధిత అధికారులు పరిశీలన కొరవడందని నూకనపల్లి సర్పంచ్ తెలుపగా వెంటనే స్పందించిన జడ్‌పిటిసిబద్వేల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అదే విధంగాప్రభుత్వ హాస్పటల్స్ డవలప్‌మోంట్ వివరాలను తెలుపాలని హాస్పటల్ నందు జరిగే కార్యక్రమాలలో కమీటి చైర్మన్‌కు ఆహ్వానం ఏది అంటు వైద్యాధికారిణి ప్రశ్నించారు. విద్యుత్‌శెఖకు సంబందించి బ్రాహ్మణపల్లి బద్వేల్ గ్రామాల విద్యుత్ సరఫరాని కుల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో కలపడం వల్ల కలువాయి సబ్‌స్టేషన్ పరిధిలో అంతరాయంకు విరామం కలుగుతుందని తెలుపుతు కొన్ని పంచాయితీలలో 24 గంటలు విద్యుత్ లైట్లు వెలగడంపై గతంలో కూడా సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని జడ్‌పిటిసి తెలిపారు. వీటితోపాటు తెలుగురాయపురం, బాలాజిరావుపేట, కేసి గోపవరంతో పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతిని ప్రమాదంకు పుంచి వుండడాన్ని విద్యుత్ అధికారులకు గుర్తు చేశారు. మండలంలో జరుగుతున్న జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలను అందరు సద్వినియోగం చేస్తుకోవాలని రెవిన్యూ సమస్యలపై స్పందన ద్వారా తమ దృష్టికి తీసుకొని రావాలని తహసిల్దారు జి స్వర్ణ తెలిపారు. ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో సంబందిత అధికారులు నివేదికను అందించాల్సి ఉండగా అందుకు నామకార్థంగా ఆశాఖకు సంబందించిన వారు వివరాలు తెలిపేందుకు సమావేశానికి రాగా అవసరం లేదు తిరిగి వెళ్లమని జడ్‌పిటిసి అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణ, పలుశాఖల అదికారులు పాల్గోన్నారు.

## ఆరోగ్యంపై ప్రజలు జైత్ర యాత్ర చేయాలి




**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రజలు దోమలతో పాటు ఆరోగ్యంపై దండయాత్ర, జైత్రయాత్ర చేయాలని డాక్టర్ పెంచలయ్య పిలుపునిచ్చారు. కోవూరులోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో బుధవారం డెంగ్యూ వాధి నివారణ కోసం వైద్యాధికారులు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి నీటి నిల్వలు లేకుండా ప్రజలు సహకరించాలన్నారు. అదేవిధంగా దోమతెరలు వాడి దోమ కాటును నివారించుకోవాలని సూచించారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మాళవిక, డాక్టర్ వెంకటా చలపతి, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ కౌశిక, డాక్టర్ భారతి, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బుడమగుంట కాలనీ పేకాట స్థావరంపై సెబ్ దాడులు

### నలుగురు వ్యక్తులు అరెస్ట్...2400 నగదు స్వాధీనం

**కావలి, జులై 5 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధి బుడమగుంట కాలనీలోని అరుంధతీయవాడ పక్కన వున్న ముళ్ల చెట్ల మధ్య జరుగుతున్న పేకాట స్థావరంపై కావలి ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెబ్) సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు బృందం బుధవారం మెరుపుదాడులు చేసింది. ఈ దాడులలో నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద వున్న 2 వేల 400 రూపాయల నగదు, రెంటు సెట్ల పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడులలో సెబ్ ఎస్ఐ శ్రీధర్, కానిస్టేబుళ్లు ఎన్.ప్రభాకర్‌రావు, టి.రఘు, కె.శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై5, ప్రభాతవార్త** జగనన్న సురక్ష కార్యక్రమంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కనప్రాంగణం నుంచి ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి, ముందుగా నిర్వహించిన సర్వే ప్రకారం లబ్ధిదారులకు అవసరమైన సర్టిఫికెట్లు అందించాలని ఆదేశించారు. జగనన్నసురక్ష కార్యక్రమంలో 11రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం అందిస్తుందని, ఏ కుటుంబానికి ఏ సర్టిఫికెట్లు అవసరమో గుర్తించి వాటిని అందించాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డను జనన ధృవీకర పత్రం తప్పనిసరిగా అందించాలని సూచించారు. జగనన్నకు చెబుదాం అర్జీలను పెండింగ్‌లో లేకుండా సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక, డిఆర్వో వెంకటనారాయణమ్మ, డిపిఓ సుస్మిత, జెడ్పి సీఈవో చిరంజీవి పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ, నమోదు పటిష్టంగా నిర్వహించాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై5, ప్రభాతవార్త** కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రత్యేక ఓటర్ల సవరణ, నమోదుకార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో ఈ.ఆర్.ఓలతో సమావేశమై జిల్లాలో జరుగనున్న ప్రత్యేక ఓటర్లు, సవరణ కార్యక్రమం అమలుపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు, ఆదేశాలు జారీచేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రత్యేక ఓటర్ల సవరణ, నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేలా కృషి చేయాలని ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 17న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాల్సిన ఉండగా, అందుకనుగుణంగా ఈ నెల 20న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో బి.ఎల్.ఓలకు, సూపర్వైజర్లకు శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 8నియోజకవర్గాల్లో ఇప్పటివరకు క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలకు సంబంధించి 7,399 ధరకాస్తులు పెండింగ్లో ఉన్న ధరకాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఈఆర్ఓలను ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజల్లో ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేలా ఈ.ఆర్.ఓలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్‌మర్మత్, కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డిఓలు మలోల, శీనానాయక్, కరుణకుమారి, జడ్పిసిఈఓ చిరంజీవి, డ్వామా పిడి వెంకటరావు, వెంకటాచలం తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డ కెఎన్‌పల్లి విఆర్ఓ



**చేజర్ల జులై5ప్రభాతవార్త:** చేజర్ల మండలం కొల్లపనాయుడుపల్లి విఆర్ఓ కొమ్మిరాజా అదే గ్రామానికి చెందిన ఓరైతు నుంచి పొజిషన్ సర్టిఫికేట్‌కు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డ ఉదంతం బుధవారం జరిగింది . ఎసిబి డియస్‌పి విఆర్ఆర్‌మోహన్ సిబ్బందితో కలసి రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నాడు. కొల్లపనాయుడుపల్లికి చెందిన గుండపనేని శ్రీనివాసులు అనే రైతు వద్ద ఇంటి పొజిషన్ సర్టిఫికేట్ కోసం 7వేల రూపాయలను డిమాండ్ చేయడంతో విసిగిపోయిన ఆరైతు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎసిబి అధికారులు బుధవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న విఆర్ఓ రాజాకు రైతు డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. సాయంత్రం పొద్దుపోయేవరకు రెవెన్యూ కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. రెవెన్యూ శాఖలో లంచం తీసుకుంటున్నారన్న ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. విఆర్ఓ రాజాను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. బుధవారం పొద్దుపోయే వరకు రెవెన్యూ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎసిబి అధికారుల దాడులు కొనసాగుతున్నాయి.

## పరిశ్రమలకు నీటిని అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై5, ప్రభాతవార్త** కృష్ణపట్నం పోర్టు ఆదాని గ్రూప్, ఇతర పరిశ్రమల అవసరాలకు నెల్లూరునగరపాలక సంస్థ నుంచి మిగులు మంచినీటి సరఫరా చేసేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. ముత్తుకూరులోని కృష్ణపట్నంపోర్టు ఆదాని గ్రూప్, ఇతర అయిల్ పరిశ్రమల ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్ అధికారులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గనిర్థేశాలను అనుసరించి నగరపాలక సంస్థ పరిధిలో భూగర్భ జలాలకు అనుగుణంగా ప్రాజెక్టు రిపోర్టును రూపొందించాలని కమిషనర్ సూచించారు. పరిశ్రమల నిర్వహకులు ప్రతిరోజూ అవసరమైన నీటి సరఫరా అంచనాలను తెలుసుకుని తదనుగుణంగా నగరం నుంచి ముత్తుకూరులోని పరిశ్రమలలో మౌళిక సదుపాయాల కల్పనతో ఉత్పాదకత పెరగడంతో పాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహంగా ఉంటుందని కమిషనర్ వెల్లడించారు. పరిశ్రమల అభివృద్ధితో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు నగరాభివృద్ధి వేగవంతమవుతుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్.ఈ సంపత్‌కుమార్, ఈ.ఈ సంజయ్, డి.ఈలు, కృష్ణపట్నం పోర్టు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాబోవు ఋతుపవనాలు దృష్ట్యా ముందస్తు చర్యలపై దృష్టి పెట్టండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై5, ప్రభాతవార్త** రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ పనులకు సంబంధించిన ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులు, సిబ్బందిని కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు. నగరపాలక సంస్థ తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై కమిషనర్ ఛాంబర్‌లో ఇరిగేషన్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో బుధవారం సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో ఎదురైన ఇబ్బందికర పరిస్థితుల దృష్ట్యాలోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు చేరకుండా ప్రధాన డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవాహం కొనసాగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్నిడివిజన్లో ఇరిగేషన్ విభాగం అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రధాన డ్రైనుకాలువల పూడికతీత పనులను చేపట్టాలని సూచించారు. అదేవిధంగా డ్రైను కాలువల్లో ప్రవాహానికి అడ్డంకిగా నిలిచే ప్లాస్టిక్ కవర్ల వంటి వ్యర్థాలను కాలువల్లో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. అండర్ బ్రిడ్జి ప్రాంతాల్లో మోటార్ల సహాయంతో ఎప్పటికప్పుడు వర్షపు నీటిని తోడేసి, రోడ్లపై నీరు నిల్లలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగరవ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు వెంటనే తీసుకోవాలని డివిజనుల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన క్లీనింగ్ పనులు చేపట్టాలని కమిషనం "ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్‌కుమార్, హెల్త్‌ఆఫీసర్, ఇంజనీరింగ్ అధికారులు, ఇరిగేషన్ శాఖ డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు ప్రజల్లో ఊహించని స్పందన



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపడుతున్న యువగళం పాదయాత్రకు కోవూరు మండలంలోని సాలుచింతల సెంటర్ నుంచి పాటూరు సరిహద్దుల వరకు ప్రజల నుంచి ఊహించని స్పందన వచ్చింది. బుధవారం స్థానిక సాలుచింతల సెంటర్‌లో 1900 మైళ్ల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించి అక్కడి నుంచి పాదయాత్రగా బయలుదేరారు. స్థానిక నేతాజీనగర్ ప్రాంతంలో బీడీ కార్మికులతో మాట్లాడి వారు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం లోఈశ్మనారాయణపురం ప్రాంతంలో మత్స్యకారులు లోకేష్‌పై పూలజల్లులు కురిపించి దిష్టి తీశారు. స్థానిక బజార్ సెంటర్‌లో వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విన్నారు. అనంతరం ఆంజనేయస్వామి గుడి ప్రాంతంలో మీ సేవ నిర్వాహకులతో మాట్లాడి వారు చెప్పిన సమస్యలను పూర్తిగా అవగాహన చేసుకుని తమ ప్రభుత్వం రాగానే మీసేవకు పూర్వవైభవం తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గుమ్మలదిబ్బ గ్రామంలో గిరిజనులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ప్రభుత్వ పాలనలో గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ప్రభుత్వంలో గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని వారికి తెలియజేశారు.

**- చేనేతకు పూర్వ వైభవం:**

గతంలో పాటూరు చీరలంటే ఆంధ్రప్రదేశ్‌లోనే కాక పలు రాష్ట్రాల్లో మంచి పేరు ఉండేదని, ఈ ప్రభుత్వ పాలనలో చేనేతలకు అందిస్తున్న సబ్సిడీలో తీసివేయడంతో చేనేతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరిగా తమ ప్రభుత్వ పాలనలో చేనేతలకు పూర్వ వైభవం తెచ్చేలా ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకుంటామని వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని చేనేతలు పెద్ద ఎత్తున ఆయనకు పూలవర్షం కురిపించి చేనేత పూలదండలను మెడలో వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**- ఆకట్టుకున్న పెళ్లకూరు స్వాగత ద్వారం:**

యువగళం పాదయాత్ర చేస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కోవూరులోని బజార్ సెంటర్‌లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో స్వాగత ద్వారం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ వీడియోలో లోకేష్‌బాబు కుప్పంలో పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి ముఖ్య సంఘటనలు ఏర్పాటు చేసి మంచి పాటలతో ఈ వీడియో స్వాగత ద్వారం ఏర్పాటు చేయడం ప్రజలను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా లోకేష్‌పై పెళ్లకూరు మిత్ర మండలి ఆధ్వర్యంలో పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బుచ్చిలో పాఠశాలల బంద్ విజయవంతం




**బుచ్చి జులై 5 ప్రబాతవార్త:** అఖిల బారత విద్యార్ధి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు జీవోనెంబర్ ఒకటిని పటిష్టంగా అమలు చేయాలని కోరుతు బుచ్చిరెడ్డిపాళెంలోని నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. ఈ సందర్బంగా ఏబివిపి బుచ్చిబాగ్ కన్వీనర్ బోయిన వినయ్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి సదుపాయాలు ఏర్పాటు చేయాలి, బుక్స్ సకాలంలో అందించాలి డిఎస్సిని వెంటనే విడుదల చేసి ఫీజునియంత్రణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలకు హెచ్‌డబ్ల్యూలు నియమించాలి అన్నారు. కార్పోరేట్ విద్యా సంస్దలకు కొమ్ముకాస్తున్న పాఠశాల విద్యను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడకపోతే ఉద్యమం తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విద్యార్ధినాయకులు వినయ్, క్రాంతి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్



**వింజమూరు, జులై5ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని పాలవాగు సమీపంలో జరుగుతున్న ఉపాదిహామీ పనులను బుధవారం వింజమూరు సర్పంచ్ ఎన్.సృజన , ఇఒ శ్రీనివాసరావులు పరిశీలించారు. పనులు చేస్తున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన మెడికల్ కిట్‌లను, తాగునీటిని పరిశీలించారు. వర్క్ ఐడి అంచనాలను పరిశీలించి మస్టర్లను తనిఖీ చేశారు. మస్టర్లలో చిన్న చిన్న లోపాలున్నాయని వాటిని సవరించుకోవాలని మరోసారి ఇలాంటి లోపాలుంటే సహించేది లేదన్నారు. పనుల్లో కూలీలకు తగిన గిట్టుబాటు వచ్చేలా కొలతలు ఇచ్చి వాటిప్రకారం పనులు చేసేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి



**వింజమూరు, జులై5ప్రభాతవార్త:** వింజమూరు మండల విద్యాశాఖాధికారి గా ఎం.జ్యోతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల ఇద్దరు ఎంఇఒలను నియమించే పద్ధతిలో మొదటి ఎంఇఒగా జ్యోతి , రెండవ ఎంఇఒగా మధుసూధన్‌రెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు. జ్యోతి ఏఎస్‌పేట, కలిగిరి మండలాల్లో సమర్ధవంతమైన అధికారిగా విధులునిర్వహించి వింజమూరుకు వచ్చారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది మౌనిక, శ్రీహరి, జలీలు తదితరులు ఎంఇఒకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం



**వింజమూరు, జులై5ప్రభాతవార్త:** అఖిల భారతవిద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం వింజమూరులో చేపట్టిన బంద్ విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి జిఒనెంబర్1ను పటిష్టం చేయాలని నగర కార్యదర్శి విష్ణు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికసదుపాయాలు కల్పించాలని , విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని , రాష్ట్ర వ్యాప్తంగా డిఎఫ్, ఆర్‌సి కమిటీని పటిష్టంగా అమలు చేసి ఫీజును నియంత్రించాలన్నారు. మెగా డిఎస్‌ను వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సిబిఎస్‌సి , ఇంటర్నేషనల్ పేరుతో జరుగుతు ఫీజు దోపిడిని అరికట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతిగృహాలకు హెచ్‌డబ్ల్యూఒలను నియమించాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. జిల్లా స్థాయిలో డిఇఒలను శాశ్వత హోదాతో నియామకం జరపాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి విద్యావ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థినాయకులు మణికంఠ, రామకృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరికి భారీగా తరలిన నేతలు



**వింజమూరు, జులై5ప్రభాతవార్త:** ఉదయగిరి లో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరిచయకార్యక్రమానికి వింజమూరు నుండి పదుల సంఖ్యల వాహనాల్లో వైసిపి నేతలతో కార్యకర్తలు తరలివెళ్ళారు. మండల పార్టీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ కన్వీనర్ లు గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి అన ్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బి.విజయకృష్ణారెడ్డిలు ప్రతి పంచాయతీ నుండి నేతలను, కార్యకర్తలను భారీగా సమీకరించి పెద్ద సంఖ్యలో వాహనాల్లో ఉదయగిరికి తరలి వెళ్ళారు. ఈసందర్భంగా గువ్వల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్తగా రాజగోపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి శుభపరిణామమన్నారు. నియోజకవర్గంలోని 8మండలాల్లో ఉదయగిరి కాంగ్రెస్‌పార్టీకి కంచుకోట అని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి కార్యకర్తలకు , నాయకులకు ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ మేకపాటి కుటుంబం అండగా ఉంటుందన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు , రాజకీయ చాణుక్యుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆశీస్సులతో 2024ఎన్నికల్లో మేకపాటి కుటుంబంపై ఈ ప్రాంత ప్రజలకు ఉన్న ప్రేమ, ఆప్యాయతను ఓట్లు రూపంలో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో భోజనపు గోపి, కాటేపల్లి ఎంపిటిసి సభ్యులు పురుషోత్తం, మండాది రాజారెడ్డి, జిలానీ తదితరులుపాల్గొన్నారు.

## గీత కార్మికులకు కుటుంబానికి 30వేల ఆర్థిక సహాయం



**ముత్తుకూరు, జూలై5, ప్రభాతవార్త:** మండలంలోని దరువుపాలెం పంచాయతీలోని తూర్పునాగుల దొరువులపాలెంకు చెందిన కత్తి రెడ్డి ఏడుకొండలు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి చనిపోవడం జిల్లా కళ్ళుగీతకార్మికుల సంఘం అధ్యక్షుడు తోట ప్రభాకర్ స్వర్గీయ కోసూరు గోవిందయ్యగౌడ్ తనయుడు రాజశేఖర్‌తో కలిసి కుటుంబాన్ని పరామర్శించి 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దరువుల పాలెం పాంచాయతీలోని తూర్పు నాగలదురువులోని వారి ఇంటి వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆలపాక సీనయ్య మాట్లాడుతూ స్వర్గీయ కోసూరు గోవిందయ్యగౌడ్ ఒక గౌడ సంఘాన్ని ఏర్పాటు చేసి ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ భరోసా ఇచ్చిన వ్యక్తి, ఈ రోజు ఆయన లేకపోవడం చాలా లోటుగా ఉందని ఆయన అన్నారు. ముత్తుకూరు మండలంలోని గీత కార్మికులకు ప్రమాదం జరిగిందని సమాచారం ఇవ్వగానే హుటాహుటిన వచ్చి కుటుంబానికి భరోసాఇచ్చి 30వేల ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. గౌడ్ సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఈ నెల 16న టౌన్ ప్లానింగ్ హాల్లో 5000వేల పారితోషకం ఇవ్వడం జరుగుతుం దన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడవడి ముత్యంగౌడ్, రామకృష్ణ, ఆలపాక సుధాకర్క, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 2024లో మరోసారి జగన్‌ని ముఖ్యమంత్రి చేద్దాం



**ఉదయగిరి జులై 5 ప్రభాతవార్త:** నియోజవకర్గ కేంద్రమైన ఉదయగిరిలో నియోజవకర్గ ఇన్‌చార్జిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరిచయ వేదికకు నియోజకవర్గం లోని 8 మండలాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలించారు. సాయింత్రం 4 గంటలకు ప్రారంభం అయిన ఈ సభలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నామీద నమ్మకం ఉంచి ఉదయగిరి నియోజకవర్గం బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యచరణలో భాగంగా జలదంకి మండలం నుండి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని త్వరలోనే మొదలు పెట్టి ప్రజలతో మమేకమౌతామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించాలని, సిఎం జగన్ 2024లో మరోసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా వైసిపి కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతు మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాల మీద పూర్తి అవగాహన ఉందని అందుకే కృష్ణాపురంలో నవోదయ స్కూల్ కట్టించామని, ఉదయగిరి ఇంజనీరింగ్ కాలేజి కటి ్టంచామని తెలిపారు. ప్రస్తుత రాజకీయాలలో ప్రత్యేక్షంగా లేకపోయినా ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు పెద్ద దిక్కుగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా జరిగిన పొరపాట్లకు తాను చింతిస్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెబుతున్నాని తెలిపారు. ఇకపైన అలాంటి తప్పులు ఎప్పుడు జరగవని రాజగోపాల్‌రెడ్డిని ప్రజలందరు ఆశీర్వదించాలని కోరారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతు చంద్రబాబునాయుడు, లోకేష్‌పై నిప్పులు చెరిగారు. పది పంటల పేర్లు కూడా తెలియని వాళ్ళు వ్యవసాయ మంత్రిగా నన్ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడో భూస్థాపితమైందని ఎవ్వరు ఆపార్టీ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్‌ఆర్ సిపి పార్టీ ప్రారంభించనప్పుడు రాష్ట్రంలోని నాయకులు పార్టీలో చేరాల వద్దా అని ఆలోచిస్తున్న తరుణంలో అండగా ఉంటానని మొట్టమొదటగా ముందడుగు వేసిన వ్యక్తి మేకపాటి రాజమోహన్‌రెడ్డి అని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తుడైన నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా ఉన్న రాజమోహన్‌రెడ్డి ఆలోచనలు ఎప్పుడు ఉదయగిరి అభివృద్ధి కోసమేనని అందుకు తన కుమారదు చనిపోయినా కూడా ఆబాదలో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అడిగి ఉదయగిరిలో ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటు చేసిన ఘనత ఆయనదని తెలిపారు. ఈకార్యక్రమానికి 8 మండలాల నాయకులతోపాటు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు, పెద్దఎత్తున తరలివచ్చారు.

## నారా లోకేష్‌ను కలిసిన అలేఖ్య దంపతులు



**కావలి, జులై 5 ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌ను బుధవారం కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, ఆమె భర్త శ్రీకాంత్ దంపతులు కలిసారు. ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. ఆయనతో ముచ్చటించారు. కోవూరు నియోజకవర్గంలోని శాలిచింతల గ్రామంలో వ్యాపారవర్గాలతో నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అలేఖ్య దంపతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ సంక్షోభం ప్రభుత్వ విధానాలపై సదస్సును జయప్రదం చేయండి



**తోటపల్లి గూడూరు, జూలై 5, ప్రభాతవార్త :** నెల్లూరు టౌన్ హాల్లోగురువారం సాయంత్రం జరిగే రైతు మహాసభను జయప్రదం చేయాలని తోటపల్లి గూడూరు మండలం సీపీఎం అధ్యక్షులు వేగూరు వెంకయ్య, కార్మిక సంఘం నేత కాల్త్ రెడ్డి రమణమ్మ విజ్ఞప్తి చేవారు. మండలంలోని ఈదూరు హరిజన వాడలో బుధవారం పర్యటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పాలనలో రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక రంగాన్ని దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. పెట్టుబడి దారులకు తొత్తుగా మారిన నిరుద్యోగ కార్మిక యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నాయని తెలిపారు. ప్రజానీకానికి అవసరమైన నిత్యవసర వస్తువులు గ్యాస్, పెట్రోల్ ధరలు నియంత్రణ లేకుండా పోవడాన్ని గుర్తు చేశారు. ఏపీ రైతు సంఘం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ కౌలు రతైఉ సంఘం సంఘటితంగా సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జగనన్న సురక్షలో సర్టిఫికేట్లు ఉచితంగా పొందవచ్చు



**కావలి రూరల్, జులై 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా పొందవచ్చునని కావలి 33వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తెలిపారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కావలి 33వ వార్డులోని చిలకావారి వీధి, పాలేటివారి వీధి, చలంచర్ల వారి వీధి, మల్లెల వారి వీధిలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అమరా మాట్లాడారు. వార్డులోని ప్రజలకు ఏఏ సర్టిఫికేట్లు కావాలో వాటికి కావాల్సిన డాక్యుమెంట్లు వాలంటీర్లకు అందజేయాలని కోరారు. సమస్యలు తెలియజేస్తే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీరాంమనోహర్‌బాబు, విఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఏడుకొండలు, వాలంటీర్లు ఆనాల కవిత, రాహుల్, బండారు మల్లేశ్వరి, గృహ సారధులు దారా సునీత, బైరవరపు సునీత, మంచికలపాటి లక్ష్మిబాయి, సోమిశెట్టి శ్రీదేవి, జ్యోతి, దంతంశెట్టి సుబ్రమణ్యం, చిల్లర నరసింహారావు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి వైద్య పరీక్షలు




**కొండాపురం, జులై 5 ప్రభాతవార్త:** కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొండాపురంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆరోగ్య సంజీవని రథం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. 130 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 90 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ కొండాపురంలో పర్యటించారు. మండలంలోని చింతలదేవి గ్రామంలో గోరంట్ల లక్ష్మమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హాజరత్, మాజీ సొసైటీ అధ్యక్షులు గోరంట్ల నరసింహులు, జాగర్లమూడి శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి దొడ్ల తిరుమల తిరుపతి నాయుడు, మాజీ మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు, కోనేటి మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరులో నారా లోకేష్ పాదయాత్రకు ఘనస్వాగతం







టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపడుతున్న యువగళం పాదయాత్రకు కోవూరు మండలంలోని సాలుచింతల సెంటర్ నుంచి పాటూరు సరిహద్దుల వరకు ప్రజల నుంచి ఊహించని స్పందన వచ్చింది. బుధవారం స్థానిక సాలుచింతల సెంటర్‌లో 1900 మైళ్ల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించి అక్కడి నుంచి పాదయాత్రగా బయలుదేరారు. స్థానిక నేతాజీనగర్ ప్రాంతంలో బీడీ కార్మికులతో మాట్లాడి వారు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. స్థానిక బజార్ సెంటర్‌లో వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడుకి సత్కారం



**బిట్రగుంట,జులై 5 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో స్వర్గీయ అమరా బచ్చు 5వ వర్ధంతిని పురస్కరించుకొని విశ్రాంత ఉపాధ్యాయుడు కురువృద్ధుడైన చిల్లర వెంకట సుబ్బారావును ఘనంగా సత్క రించారు. బోగోలు రాజ వీధిలోని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న షిర్డీ సాయిబాబా మందిరంలో అమరా బచ్చు వర్ధంతిని నిర్వహించారు. ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్‌సాగర్ ఆధ్వర్యంలో సాయిసేవకులు విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బరావుని సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్‌సాగర్ మాట్లాడుతూ స్వర్గీయ అమరా బచ్చు తన యావదాస్తిని ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, సేవా రంగాలకు వినియోగించడం ఎంతైనా ప్రశంసనీయమన్నారు. ఆమె సోదరుడు బచ్చు కృష్ణకుమార్ నేతృత్వంలో ఈ సేవలు కొనసాగిస్తూ అమరా ఆశయాలు కొనసాగించడం అభినందనీయన్నారు. కోట్లాది రూపాయలు ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. అమరా బచ్చు వర్ధంతిని పురస్కరించుకొని ఆమె ఆత్మశాంతి కోసం షిర్డీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు వస్త్రదానం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## బాలుర సంక్షేమ వసతి గృహానికి గ్రావెల్ రోడ్డు



**బిట్రగుంట,జులై 5 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాలెం నందు గల ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహానికి గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం బాలుర వసతి గృహాన్ని నిర్మించినా వసతి గృహం లోపలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేదు. దీంతో వర్షా కాలం సమయంలో వసతి గృహం చుట్టూ చదును లేక పోవడంతో వర్షపు నీరు నిల్చి తీవ్ర దుర్గంధం వెదజ ల్లుతూవుండేది. ఈ విషయాన్ని పలుమార్లు ఉన్నతాధి. కారులకు తెలియజేసినా స్పందించకపోవడంతో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల చొరవతో వైసిపి నేత గండూరు శ్రీనివాసులు గ్రావెల్ రోడ్డు వేసి రోలింగ్ పూర్తి చేశారు. దీంతో ఈ ప్రాంత వాసులంతా సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇదే మార్గంలో మూసివేయబడ్డ శిథిలావస్థకు చేరుకున్న బాలికల వసతి గృహాన్ని తొలగించి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ బాలికల సంక్షేమ వసతి గృహంలో విషక్రిముల బెడద తీవ్రంగా వుందని దీనిపై సంబంధిత అధికారులు స్పందించాల్సి న అవసరం ఎంతైనా వుంది.

## ఎస్వీపాలెంలో జగనన్న సురక్ష సన్నాహక సమావేశం



**బిట్రగుంట,జులై 5 ప్రభాతవార్త** బోగోలు మండలం సిద్దవరపు వెంకటేశ్వరపాళెం సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి, వాలంటీర్లు, గృహ సారధులతో సమావేశమయ్యారు. సచివాలయ పరిధిలో వాలంటీర్లు తమ సర్వే ద్వారా గుర్తించబడిన లబ్దిదారుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై వీరు చర్చించారు. వాలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి లబ్దిదారులకు అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేసి సంక్షేమ పథకాలకు అర్హత వుంటే వెంటనే దరఖాస్తు చేసుకుంటే ఆగస్టు 1 నుండి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం వర్తింపజేయాలన్న సంకల్పాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

## జగనన్న సురక్షపై సిబ్బందికి అవగాహన



**తోటపల్లి గూడూరు, జూలై 5, ప్రభాతవార్త** మండలంలోని పొట్లపూడి వెంకన్నపాలెం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో ప్రజలకు అందించే సేవలను వివరించే క్రమంలో గ్రామాల నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో బుధవారం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైకాపా రాష్ట్ర నేత విజయ డెయిరి మాజీ చైర్మన్ సుధీర్‌రెడ్డి, సచివాలయ మండల ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్రబాబు తమ తమ సందేశాలలో జగనన్న సురక్ష సర్వే ద్వారా 11 రకాల ఉచిత సేవలను గురించి విపులంగా వారు వివరించారు. సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు అధికారుల సూచనల మేరకు వారికి కేటాయించిన గృహాలను సందర్శించి వారి నుంచి సమస్యలు తెలుసుకొని డేటా ద్వారా పొట్లపూడిలో 15 వ తేదీ వెంకన్నపాలెంలో 18వ తేదీన నిర్వహించే సురక్ష పథకం సమావేశంలో ఆయా సర్టిఫికేట్లను సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా ప్రజల అవసరాల కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అవినాష్‌రెడ్డి, దువ్వూరు గంగాధర్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆదిశేషయ్య, ధనయ్య, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నిశాంతి, శివరామిరెడ్డి, రాకేష్,గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పెళ్లకూరు స్వాగత ద్వారం



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర చేస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కోవూరులోని బజార్ సెంటర్‌లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో స్వాగత ద్వారం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ విడియోలో లోకేష్‌బాబు కుప్పంలో పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి ముఖ్య సంఘటనలు ఏర్పాటు చేసి మంచి పాటలతో ఈ వీడియో స్వాగత ద్వారం ఏర్పాటు చేయడం ప్రజలను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా లోకేష్‌పై పెళ్లకూరు మిత్ర మండలి ఆధ్వర్యంలో పూలవర్షం కురింపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థికి నగదు ప్రోత్సాహం



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరు మండ లం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో తెలుగు మీడి యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం పొందిన ఎం. అనుపమకు పాఠశాల పూర్వ వి ద్యార్థి అభివృద్ధి ప్రదాత మారంరెడ్డి బలరామిరెడ్డి రూ. 5వేలను ప్రోతానసహక బహుమతిగా ఆ వి ద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధారాణి మాట్లాడుతూ గత సంవత్సరాలుగా ప్రథమ స్థానంలో సాధించిన విద్యార్థులకు బలరామిరెడ్డి నగదు బహుమతిని అందజేస్తూనే ఉన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరుచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటీ, తదితరులు ఉన్నారు.

## ఐఐటీ మద్రాస్‌లో గీతాంజలి విద్యార్థులకు శిక్షణ



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మూడవ సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు గత నెల రోజుల పాటు ఐఐటీ మద్రాస్‌లో నిర్వహించిన 8 వారాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు టి. దిలీప్, సాయి కార్తికేయ, ఎం. దామోదర్‌రావు, ఎండీ అబూబకర్ సిద్ధికి ఎస్‌కే అన్వర్‌బాషాలు ఐఐటీ మద్రాస్ సివిల్ విభాగం ఆచార్యులు ఎస్‌ఎం శివ నాగేంద్ర మార్గదర్శకత్వంలో ఎమీషన్ ఇన్వెంటరీ స్టడీ ఫర్ నెల్లూరు సిటీ అనే అంశంపై శిక్షణ పొందారన్నారు. ఈ విద్యార్థులను కళాశాల సివిల్ విభాగాధిపతి ఉమా సాయికృష్ణ, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## లాభాల బాటలో పడుగుపాడు సొసైటీ



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సేవలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్ ద్వారా రైతులకు ఎస్‌టీవో ద్వారా 8.46 కోట్లు మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్‌ఏవో ద్వారా 2.80 కోట్ల రుణాలు గోల్డ్ లోన్ ద్వారా రైతులకు 4.86 లక్షలు , హౌసింగ్ ద్వారా ఇప్పటివరకు 20 లక్షల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు.

రానున్న ఆర్థిక సంవత్సరంలో రైతులకు 35 కోట్ల మేర రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. తమ సొసైటీ ఆవరణలో రైతుల కొరకు బ్యాంక్ ఏర్పాటు చేసి బంగారు నగ లపై తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడమే కాకుండా లాకర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. ఇప్పటివరకు డిపాజిట్ రూపంలో 1.26 కోట్లు ఉందని, అందులో 15 లక్షల మేర కోవూరు ఎమ్మెల్యే ప్రస న్నకుమార్‌రెడ్డికి సంబంధించిన ఎన్‌ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రా లు వారికి అందించడం జరిగిందన్నారు. ఇందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. సొసైటీ డైరెక్టర్లు గుణ్ణం జనార్ధన్, అంబటి ప్రసాద్, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ ఉద్యోగులు ఉన్నారు.

**సొసైటీ పాలకవర్గానికి ఘన సన్మానం** పాలకవర్గం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని పడుగుపాడు సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డైరెక్టర్లు జనార్ధన్, అంబటి ప్రసాద్‌లను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని షాపుల యాజమానులు సహకార బ్యాంక్ అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్ తెలిపారు.

డిపాజిట్ మహోత్సవాల్లో భాగంగా కోవూరు పట్టణంలోని పలు షాపులను బ్యాంక్ సిబ్బందితో కలిసి బుధవారం ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్‌లో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తమ బ్యాంక్‌లో లాకర్ సౌకర్యంతో పాటు బంగారంపై రుణాలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## నోటి ప్రసాదరెడ్డి జన్మదినానికి ప్లేట్లు, గ్లాసులు వితరణ

**కావలి రూరల్, జులై 5 ప్రభాతవార్త** కావలి పట్టణం 16వ వార్డు పరిధిలోని బాలకృష్ణారెడ్డినగర్ బిట్ 1 అంగన్‌వాడీ పాఠశాల నందు కాంట్రాక్టర్ నోటి ప్రసాదరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసేందుకు ప్లేట్లు, గ్లాసులు లేక ఇబ్బందులు పడుతుండటంతో ముసునూరుకు చెందిన కాంట్రాక్టర్ నోటి ప్రసాదరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారి దాతృత్వంతో పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు దాతృత్వ గుణాన్ని అలవర్చుకొని నోటి ప్రసాదరెడ్డిని

**CHANGE OF NAME**

I, CHALAMCHARLLA PRADEEPA KUMARI W/o. SURA SRINIVASULU REDDY (Old Name) resident of Panchedu Villege, Buchhireddypalem Mandal,SPSR Nellore District, Andhra Pradesh. Shall henceforth be Known as

**SURA PRADEEPA**

W/o.Sura Srinivasulu Reddy (New Name)

**CHANGE OF NAME**

I, SURA SRINIVASULU S/o SURA KODANDARAMI REDDY (Old Name) resident of Panchedu Villege, Buchhireddypalem Mandal, SPSR Nellore District, Andhra Pradesh. Shall henceforth be Known as

**SURA SRINIVASULU REDDY**

S/o.Sura Kodandarami Reddy (New Name)



ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సంస్థ సలహాదారుడు చేవూరు ప్రభయ్య, సభ్యులు షేక్ షఫి, నేలపాటి శ్రీనివాసులు, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ సి.హెచ్.అనిత, ఆయా డి.సుభాషిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సన్నాహక సభ కావలిలో ఈ నెల 9న



**కావలి, జులై 5 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా ఈ నెల 9వ తేది కావలి ముసునూరులోని మాతమ్మ గుడి వద్ద జరుగుతున్న సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ విచ్చేస్తారని ఎమ్మార్పీఎస్ నేతలు తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎస్‌పి నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, కావలి నియోజకవర్గ కన్వీనర్ అక్కిలిగుంట యేసురత్నం, జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకిలు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణమాదిగ పోరాటం చేస్తున్నారన్నారు. అయితే ప్రతి పార్టీ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి వారివారి మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారే తప్ప అమలు చేసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. ఈసారి మా హక్కులు సాధించుకునేందుకు 'చలో హైదరాబాద్ సన్నాహక సభను తలపెడుతున్నట్లు తెలిపారు. ఈ సభకు మద్దతుగా కావలి పట్టణం ముసునూరులోని మాతమ్మ గుడి వద్ద ఈ నెల 9వ తేది సాయంత్రం 5 గంటలకు సన్నాహక సభ జరుగుతున్నట్లు తెలిపారు. కావలి పట్టణం, పరిసర ప్రాంతాల్లోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్, ఎంఎస్ఎఫ్, యంయంయస్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు ఈ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కొణిజేటి రామమోహన్, బోయిన మనోహర్, కత్తి శివయ్య, మందా మల్లి, చేవూరు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.

## 15 రోజుల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట




**కావలి, జులై 5 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను 15 రోజుల లోపల పరిష్కరించకపోతే సమ్మె చేస్తామని కార్మికులు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. బుధవారం కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన ధర్నా కార్యక్రమాన్ని కార్మికులు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు యం.అంకయ్య, కె.నాగరాజు, ఎ.ప్రభావతి, కె.వేణు, ఎ.నాగరాజు, జి.కిషోర్, వై.నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. డైలీ వేజ్ కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. యుఎఎన్ నెంబరుకు కార్మికుల ఆధార్ లింక్ చేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులందరికి కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, యూనిఫామ్‌లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన కారణంగా తొలగించిన కార్మికుల ఈపిఎఫ్ సెటిల్‌మెంట్ చేయాలన్నారు. ఆప్కాస్ నుండి తొలగించిన కార్మికుల స్థానంలో వారి పిల్లలను నియమించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలన్నారు. కావలి పట్టణ జనాభా, విస్తీర్ణం మేరకు తగిన కార్మిక సిబ్బందిని నియమించాలన్నారు. పర్మినెంట్ కార్మికుల చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

## మేకపాటి పరిచయ సభకు బారీ జనసమీకరణతో జగ్గయ్య




**జలదంకి, జులై5, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పరిచయ సభకు బుదవారం జలదంకి మండలం ఎల్.ఆర్‌అగ్రహారంనుంచి బారీ సంఖ్యలో ఆపార్టీ కార్యకర్తలు నాయకులు తరలివెళ్ళారు. మండల సీనియర్ నాయకుడు గుర్రం జగ్గయ్య ఆద్వర్యంలో రెట్టించిన ఉత్సాహంతోపంచాయతీలోని పార్టీశ్రేణులు బస్సు, 4టెంపోలలో షుమారు 150మంది వరకు బయలుదేరి వెళ్ళారు. ఈసందర్బంగ ఉదయంనుంచే గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. పార్టీ జండాలు చేబూనిన కార్యకర్తలు రాజగోపాలరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. జైజగన్ వంటినినాదాలతో హోరెత్తించారు. ఈసందర్బంగ జగ్గయ్య మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజారంజక పాలనతో ప్రజల మన్ననలను పొందారని కొనియాడారు. సంక్షేమ ఫలాలను కుల, మత, పార్టీల కతీతంగ అర్హులందరికి అందించారని కావున ఈసారికూడా ఆయనే సి.ఎం పీఠం అదిరోహిస్తారని అన్నారు. ఉదయగిరిలో నియోజకవర్గంలో మేకపాటి భారీ మెజారిటీతో విజయం సాదిస్తారని స్పష్టంచేశాడు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు



ఉలవపాడు, జూలై5, ప్రభాతవార్త నెల్లూరు కందుకూరు నియోజక వర్గం, ఉలవపాడు మండలంలోని కరేడు 1, 2, 3 సచివాలయాల్లో జగనన్న సురక్ష అవగాహన సదస్సు కార్యక్రమం గ్రామ సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే 11ఉచిత సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వాలంటీర్లు మీ క్లస్టర్‌లో ఉచిత సేవలు గుర్తించి వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మండల జెసిఎస్ కన్వీనర్‌వెలిచెర్ల ధనకోటి, గ్రామ ఉపసర్పంచ్ తెడ్డు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ గ్రామ పార్టీ కన్వీనర్ దగ్గుమాటి సీతారామరెడ్డి, సచివాలయ కన్వీనర్ల, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## కన్వీనర్ వర్గం దుమ్మా

**జలదంకి, జులై5, ప్రభాతవార్త:** జలదంకి వై..సి.పిలో ముసలం ఏర్పడింది. పార్టీలో వర్గపోరు మరోసారి బయ టపడింది. మేకపాటి రాజగోపాలరెడ్డిని సమన్వయ కర్తగా ఆపార్టీ అదిస్టానం ప్రకటించిన అనంతరం మండల నాయకగణం గ్రూపులుగ విడిపోయి బృందాలుగ ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆసందర్బంలో కొన్ని పంచా యతీల నేతలు మండల కన్వీనర్ మార్పును ప్రస్తావించి గట్టిగానే పట్టుబ ట్టినట్లు సమాచారం. ఈపరిణామం కన్వీనర్ జనార్దన్‌రెడ్డికి అగ్రహం తెప్పిం చిందని వినికిడి. అనంతరం ఆయన తనవ ర్గీయులతో మేకపాటిని కలవ డం విషెస్ తెలపడం వంటివి జరిగాయి. అయినప్పటికి వారిలో అనుమానపు బీజాలు తొలగకవున్నాయని పరిస్తితులను నిసితంగ గమనిస్తున్నారని కొందరు నేతలు చర్చించుకోవడం కని పించింది. ఈనేపద్యంలో ఆహ్వానసభ తేదీ ఖరారు కావడం జరిగింది. ఈసభకు తనపెత్తనంలోనే జనస మీకరణ, వాహనాలు వంటివి జరగాలని జనార్వన్‌రెడ్డి పట్టుబట్టారని పార్టీశ్రేణులు చెప్పు కుంటున్నారు. అందుకు మేకపాటి స్పందించలేదని ఫలితంగ తన వర్గనేతలో చర్చించి ఆహ్వాన సభకు దూర ంగ వున్నారని నిర్ణయించారని ప్రచారం జరుగుతుం ది. ఈపరిణామం మండల పార్టీలో ఏమలుపు తిరుగుతుందో వేచిచూడాల్సిందేనని పార్టీ వర్గాలు అంచనావేస్తున్నాయి.




## గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ముత్తుకూరు, జూలై5, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదంలో మరణించిన గీత కార్మికులను వెంటనే ఆదుకోవాలని నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ అన్నారు. స్వర్గీయ కోసూరు గోవిందయ్య తనయుడు రాజశేఖర్ గౌడ్‌తో కలిసి మండలంలోని పంటపాలెం పంచాయతీలో జిల్లా ఉపాధ్యక్షులు, సర్పంచ్ ఆలపాక సీనయ్య నివాసం వద్ద బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తోట ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులను అసంఘటిత కార్మిక గుర్తించి ప్రమాద ఎక్స్‌గ్రేషన్ రెండు లక్షల నుంచి 10లక్షలకు పెంచాలన్నారు. అలాగే ప్రతి కళ్ళు సొసైటీకి చెట్టు పెంచుటకు ఐదు ఎకరాలు భూమిని కేటాయించాలన్నారు. 50సంవత్సరాలు దాటిన ప్రతి గీత కార్మికుడికి 5వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న వృత్తి పారితోషకం 10వేలు గీత కార్మికులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవడంలో నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని, జీవో నెంబర్ ప్రకారం ఎక్స్‌గ్రేషియా అమలు చేయాలని ముక్త కఠంగా తెలిపారు. మా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నామనప్నారు. ఈ విషయంపై గౌడ్ సంఘం నేతలు అందరూ కలిసి వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇచ్చిన జీవో ప్రకారం ఎక్స్‌గ్రేషన్ అందజేసి తమమాటలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేసేదానికి కూడా వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్యగౌడ్, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభసభ్యులు వేమిరెడ్డిని కలిసిన రేబాల సర్పంచ్



**బుచ్చి జులై 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామ సర్పంచ్ లగంతోటి బాగ్యలక్ష్మీ రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. రేబాల గ్రామాభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఇటీవల సర్పంచ్ ఆద్వర్యంలో ప్రారంభించి గ్రామస్తుల సహకారంతో నిర్మాణం అవుతున్న స్మశాన వాటిక అభివృద్ధికి నిదులు కోరగా వీపిఆర్ పౌండేషన్ నుండి 5 లక్షలు రూపాయాలు మంజూరు చేసి, చెక్కులు అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోసింరెడ్డి శ్రీనివాసులురెడి , వెంకటరెడ్డి, మస్తానయ్య, సచివాలయ కన్వీవర్ హరిప్రసాద్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, టెంకాయల సుధాకర్ పాల్గోన్నారు.




## అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు



**సైదాపురం జులై 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమప థకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తిరుపతి వైసిపి జిల్లా అద్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రామసాగరం సచివాయం పరిధిలో బుధవారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళుతు ఆయా కుటుంబసభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటు ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తు లబ్దిదారులకు బుక్‌లేటులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్రంలో అభివృద్దే లక్ష్యంగా ప్రతి పేద వాడికి సంక్షేమపథకాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామాలలో సచివాలయ వ్యవస్థను తీసుకొని వచ్చి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ ఎస్.శ్రీనివాసు లు, ఎంపిడిఓ మీసాల వెంకటేశ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్, రామసాగరం సచివాలయం కన్వీనర్ ఆరికట్ల రాజశేఖర్‌నాయుడు, మల్లికార్జుననాయుడు, గ్రామ సర్పంచ్ ముత్తుకూరు వెంకటరత్నమ్మ నాయకులు కనుపూరు పార్ద సారది, రాజామోహన్‌నాయుడు, రాజా, మండలనాయకులు ,అధికారులు పాల్గోన్నారు.













## 2 కోట్ల 40 లక్షలతో బట్లదిన్నె కాంక్రీట్ రోడ్డుకు ఎమ్మెల్యే శంఖుస్థాపన



**కావలి, జులై 5 ప్రభాతవార్త** కావలి మండలం తాళ్ళపాళెం పంచాయతీ బట్లదిన్నె గ్రామంలో 2 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి టెంకాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. ఈ గ్రామంలో డ్రైనేజి కాలువ నిర్మాణానికి మరో 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నో ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయని బట్లదిన్నె గ్రామం రోడ్డు మాత్రం పూర్తి కాలేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో 2 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేయడం జరిగిందన్నారు. కరోనా వల్ల నిర్మాణం ఆగిందన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా బట్లదిన్నె గ్రామానికి రావడం గ్రామస్తులు ఈ రోడ్డు నిర్మాణం ముందు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం ఎంతో అవసరమన్నారు. రోడ్డు వేస్తేనే ఓట్లు వేస్తామని గ్రామస్తులు చెప్పడం జరిగిందన్నారు. కాంక్రీట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన తర్వాత బట్లదిన్నె గ్రామ ప్రజల దగ్గరకు వస్తానని తాను చెప్పడం జరి గిందన్నారు. ఈ రోజు ఈ రోడ్డుకు శంఖుస్థాపన చేయడం జరిగిం దన్నారు. త్వరలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని పాటుపడుతున్నానన్నారు. బట్లదిన్నె గ్రామంలోని ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలలో ఏదో ఒకటి అందుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు తదితర సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జంపాని రాఘవులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు భారీ స్వాగతం పలికి సత్కరించారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**చేజర్ల, జులై5 ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని ఎరువులు, పురుగు మందులు , విత్తనాల దుకాణాలను బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు . మండలంలోని ఆదూరుపల్లి, చేజర్లలో ఉన్న పలు దుకాణాలను ఆత్మకూరు ఎడిఎ దేవసేన , చేజర్ల వ్యవసాయాధికారి వి.శశిధర్‌లు ఇంటర్నల్ స్క్వాడ్‌గా దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల బయట స్టాక్‌బోర్డులు ఏర్పాటు చేయాలని , ఎరువులకు సంబంధించిన ధరలను సూచించే బోర్డులను కూడా ఉంచాలన్నారు. రైతులకు అమ్మిన ఎరువులకు సం బంధించి బయోమెట్రిక్ వేయించాలని దుకాణదారులకు సూచించామన్నారు. ఎరువుల కొరతను సృష్టించకుండా ఎమ్మార్పీ ధరలకే అమ్మాలన్నారు.